ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

అందమైన వస్త్రాలు
తనువువండువైన నమూనాలు
బనారస్, బనారస్‌సిల్క్, బనారస్ కాటన్ బనారసి
పార్టీ చీరెలు
బనారస్ శారీ షో రూమ్
హిమాయితనగర్: ఎలక్ట్రిక్ బస్-స్టేషన్ ప్రక్కన
హైదరాబాద్ ఫోన్: 37603
(బనారస్: మహమ్మద్ యాకిబ్ అండ్ సన్స్: బ్రాంచి)

స్త్రీలు, పురుషులు
వినూత్న సమూనాల వస్త్రాలకు
విచ్చేయండి
తేజూ మల్స్
ఎమ్ జి. రోడ్; సికిందరాబాద్.

సంపుటి 12 : సంచిక 154 * సికిందరాబాద్ 7—3—1972 మంగళవారం * 8 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

ఆగస్టు 14 వ తేదీన పాకిస్తాన్‌లో సైనికపాలన రద్దుకు భుట్టో వాగ్దానం

వచ్చే నెలలో జాతీయ అసెంబ్లీని సమావేశపరుస్తున్నట్టు ప్రకటన

నూతన రాజ్యాంగ రచనకు అవామీపార్టీ నాయకులు తెచ్చిన ఓ తీడికి లొంగుబాటు

న్యూఢిల్లీ, మార్చి 6 (యు.ఎన్.ఐ, పి.టి.ఐ)

పాకిస్తాన్‌లో సైనిక శాసనపాలన ఆగస్టు 14వ తేదీన రద్దు చేయడానికి, ఏప్రిల్ 14వ తేదీన నేషనల్ అసెంబ్లీని సమావేశపరచడానికి ప్రెసిడెంట్ భుట్టో వాగ్దానం చేసారు.

పాకిస్తాన్ నేషనల్ అవామీ పార్టీ జమియత్-ఉల్‌ఉలేమా ఇస్లామ్ పార్టీ తీసుకువచ్చిన ఒత్తిడికి లొంగిపోయి భుట్టో యీ ప్రకటన చేసారు.

నేషనల్ అవామీ పార్టీ నాయకుడు ఖాన్ అబ్దుల్ వలీ ఖాన్, జమియత్ ప్రధాన కార్యదర్శి మౌలానా ముఫ్తీ మహమ్మద్‌తో మూడు రోజులపాటు భుట్టో జరిపిన చర్చలలో కుదిరిన ఒప్పందం మేరకు భుట్టో యీ ప్రకటన చేసారు. ఒప్పందంలోని అంశాలను భుట్టో స్వయంగా నేటిరాత్రి రేడియో ప్రసంగంలో వెల్లడి చేసారు.

బలూచిస్తాన్ వాయవ్య సరిహద్దురాష్ట్రాలలో, అవామీపార్టీ, జమియత్ కలసి ఏర్పాటు చేసుకున్న కూటమి-మెజారిటి పార్టీగా భుట్టో అంగీకరించారు. ఈ రాష్ట్రాలలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి వారికి అధికారం ఉన్నదని ఒప్పుకున్నారు. ఈ రెండు రాష్ట్రాలలో గవర్నర్ల నియామకం విషయంలో పార్టీలతో సంప్రతించేదానికి కూడా ప్రెసిడెంట్ భుట్టో అంగీకరించారు.

1973వసంవత్సరపు భారతప్రభుత్వచట్టం 1947 స్వాతంత్ర్యచట్టం ప్రాతిపదికగా తాత్కాలిక రాజ్యాంగాన్ని తయారుచేయాలనికూడా చర్చలలో అంగీకారం కుదిరినది.

శాశ్వత రాజ్యాంగ రచనకుగాను ఒక కమిటీ ఏర్పాటు చేయాలని, ఆగస్టు 14న తిరిగి సమావేశమయ్యే జాతీయ అసెంబ్లీ పరిశీలనకు వీలుగా యీకమిటీ రాజ్యాంగ రచననువూర్తి చేసి ఆగస్టు ఒకటవ తేదీకి ముసాయిదా సమర్పించాలని చర్చలలో అంగీకరించారు.

శాశ్వత రాజ్యాంగం అమలులోకి వచ్చేవరకు జాతీయ అసెంబ్లీయే రాజ్యాంగ పరిగా కూడా వ్యవహరిస్తుంది.

ప్రాంతీయ అసెంబ్లీలను ఏప్రిల్ 21వ తేదీన సమావేశపరచాలని, పార్లమెంటరీ మెజారిటి ప్రాతిపదికగానే కేంద్ర ప్రభుత్వమూ, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు కావాలని కూడా అంగీకరించారు.

నేటి రాత్రి 8-45కు పాకిస్తాన్ రేడియోలో ప్రసంగిస్తూ భుట్టో ఈఅంశాలు ప్రకటించారు.

బంగ్లాదేశ్‌కు శ్రీలంక గుర్తింపు

కొలంబో, మార్చి 6 (ఎ.పి.,పి.టి.ఐ)

బంగ్లాదేశను శ్రీలంక గుర్తించినట్టు ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే మొన్న షేక్‌ముజిబుర్‌రహమాన్‌కు పంపిన ఒక సందేశంలో చెప్పారు.

బంగ్లాదేశను గుర్తించడంలో తొందరపడినందుకు శ్రీమతి బండారునాయకే ప్రభుత్వం విమర్శకు గురైంది. ముఖ్యంగా హార్డ్ అనుకూల కమ్యూనిస్టుపార్టీ ఈ విషయంలో తీవ్రంగా విమర్శించింది. శ్రీలంక బహిరంగప్రకటన ప్రభుత్వంలో ఈ పార్టీ కూడా భాగస్వామి.

బొకారో కర్మాగారం కోక్ బట్టికి ప్రారంభోత్సవం

రాంచీ, మార్చి 6 (పి.టి.ఐ)

దేశంలోకెల్లా పెద్ద ఉక్కుకర్మాగారమైన బొకారోలో కోక్‌వాగ్గు తయారుచేసేమొదటి బట్టికి కేంద్ర ఉక్కు-గనుల మంత్రి శ్రీ మోహన్‌కుమార్ మంగళం నేడు ప్రారంభోత్సవం చేసారు.

ఈబట్టిని "కోక్ ఓవెన్ బ్యాటరీ" అని వ్యవహరిస్తారు.

కోక్‌బట్టిని నేడు ప్రారంభించడంతో బొకారో కర్మాగారం ఉత్పత్తిఘట్టం మొదలైనది.

బట్టి మూడునెలలపాటు కాలిన తర్వాత కోక్‌వాగ్గు ఉత్పత్తి ప్రారంభమవుతుంది.

కోక్ బొగ్గును బ్లాస్ట్ ఫర్నేసులలో ఉపయోగిస్తారు.

బొకారో కర్మాగారపు మొదటి బ్లాస్ట్ ఫర్నేస్ (కొలిమి) వచ్చే జూన్ నెలలో ప్రారంభం కావలసి ఉంది.

బవుళి కార్మికుల సమ్మెపై త్రైపాక్షిక చర్చల విఫలం

మద్రాసు, మార్చి 6 (పి.టి.ఐ)

24 రోజులుగా సాగుతున్న కోయంబత్తూరు జవుళి మిల్లుల కార్మికుల సమ్మెను అంతంచేసే నిమిత్తం మూడు రోజులపాటు జరిగిన త్రైపాక్షిక చర్చలు నేడు విఫలమయ్యాయి.

ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి సూచించిన రాజీ ప్రతిపాదనను యజమానుల ప్రతినిధులు అంగీకరించలేదు.

ఈ ప్రతిపాదనలపై కార్మికుల ప్రతినిధులు వ్యాఖ్యానిస్తూ "సంతోషకరమైన విషయం" అన్నారు. అయితే ఈ ప్రతిపాదనలను తాము పరిశీలించి తరువాత తమ అభిప్రాయాన్ని ప్రకటిస్తామని వారు పేర్కొన్నారు.

యజమానులు తన ప్రతిపాదనలను అంగీకరిస్తారని ఆశిస్తున్నట్లు శ్రీ కరుణానిధి తరువాత విలేకరులకు లెక్కపెట్టారు.

సమ్మె విరమణకు అనుకూల వాతావరణం సృష్టించడం జరిగింది అని ఆయన అన్నారు.



సిద్దిపేట నియోజకవర్గంలో గత ఆదివారంనాడు ఇద్దరు వికలాంగులు వోటు హక్కును వినియోగించుకోవడానికి మరులు సహకరిస్తున్నప్పటి దృశ్యాలు.

రాష్ట్రంలో రేపు రెండవ ఘట్టం పోలింగ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 6

రాష్ట్రంలోని 126 విధానసభనియోజకవర్గాలలో 8వ తేదీన పోలింగ్‌జరుగుతుంది. నేడు సాయంత్రం ఐదున్నర గంటలలో ఎన్నికల బహిరంగ ప్రచార కార్యక్రమాలు ముగిసాయి.

287 అసెంబ్లీ స్థానాలలో 17 మంది కాంగ్రెస్ అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నికైనారు. మిగతా 270 నియోజకవర్గాలలో నిన్న మొదటి విడత పోలింగ్ 144 నియోజకవర్గాలలోను మిగతావాటిలో రెండవ విడత పోలింగ్ 8వ తేదీన జరుగుతుంది.

రాష్ట్ర ముఖ్యమంత్రితోసహా ఏడుగురు మంత్రులు, ఆరుగురు మాజీ మంత్రుల నియోజకవర్గాలలో నిన్న పోలింగ్‌జరిగింది.

8వ తేదీన జరుగనున్న పోలింగ్‌లో కాంగ్రెస్ పార్టీ మొత్తం 126 స్థానాలకు పోటీ చేస్తున్నది. అన్ని స్థానాలకు పోటీ చేస్తున్న పార్టీ మరొకటి లేదు.

అయితే 184 మంది ఇండిపెండెంట్లు పోటీలో ఉన్నారు. వీరిలో చాలా మంది తిరుగుబాటు కాంగ్రెస్ వాదులు.

వీరుగూ

14. స్థలాలు
ప్రజానమితి 8, ప్రజా
(మిగతా 2 వ పేజీలో)

భాషానీకి తీవ్ర అస్వస్థత

ఢాకా, మార్చి 6 (పి.టి.ఐ)

బంగ్లాదేశ్ నేషనల్ అవామీపార్టీ నాయకుడు మౌలానా భాషాని తీవ్ర అస్వస్థులుగా ఉన్నారు.

ఆయన రక్తపు పోటులో బాధపడుతున్నట్టు భాషాని కార్యదర్శి పంపిన తంతి ద్వారా తెలిసినదని బి.ఎస్.ఎస్. వార్తాసంస్థ తెలియజేసింది.

భాషాని తంగేల్‌లోని ఆయన నివాస గృహం సంతోషంతో అస్వస్థులుగా ఉన్నారు.

కాంగ్రెస్‌నుండి రంగరాజు బహిష్కరణ

ముగురు జిల్లాపరిషత్తు అధ్యక్షులకు నుంచాలుషీ నోటీసులు

హైదరాబాద్, మార్చి 6 (యు.ఎన్.ఐ)

అధికారకాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారన్న ఆరోపణపై పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన కాంగ్రెస్ [illegible] శ్రీ రంగరాజును, కానుకుర్తి శ్రీ జాజిశ్వరరావును పార్టీనుండి సస్పెండ్ చేసినట్టు వి. సి. సి. అడ్‌హాక్‌కమిటి అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ నేడు ప్రకటించారు.

వచ్చే గోదావరిజిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ ఏ. దానినీడు మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. కె. రెడ్డి,మెదక్ జిల్లాపరిషత్తుఅధ్యక్షుడు శ్రీ నరసింహారెడ్డి పార్టి వ్యతిరేక కార్యకలాపాలుసాగిస్తున్నందుకు నుంచాలుషీ కోరుతూ నోటీసులు జారీ చేసినట్టు శ్రీ ఇస్మాయిల్ ఈ ప్రకటనలో తెలిపారు.

రాష్ట్రంలో ప్రభుత్వ వ్యవసాయ క్షేత్ర స్థాపనకు అవకాశం

కేంద్రసంస్థసుముఖత: రాష్ట్రప్రభుత్వంఉత్సాహం చూపడంలేదని ఎమ్. ఆర్. కృష్ణ వ్యాఖ్య

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 6

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐదు వేల ఎకరాల భూమిని ఇస్తే ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాన్ని నెలకొల్పడానికిప్రభుత్వ వ్యవసాయక్షేత్రాల కార్పొరేషన్ సంసిద్ధత ప్రకటించింది.

ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాల కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎమ్. ఆర్. కృష్ణ నేడు ఇక్కడ పత్రికా గోష్ఠిలో ఈవిషయం చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలోసరిగా ఉత్సాహం చూపించడం లేదని ఆయన అన్నారు. దేశం మొత్తంలో 11 ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలు ఉన్నాయి. ఇందులో మిజో కొండ ప్రాంతాలలో ఏర్పాటుచేసినది కూడా ఉన్నది.

పంటల అభివృద్ధికోసం జరుగుతున్న మిశ్రమాత్మక కృషికి ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలు ఎంతగా తోడ్పడుతున్నాయని శ్రీ కృష్ణ చెప్పారు.

ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలచుట్టు ప్రక్కల గల రైతులకు ఆదర్శమైన ఎరువులను, విత్తనాలను, యంత్ర సామగ్రులను సరఫరా చేయడం జరుగుతున్నది.

సన్నకారురైతులు గరిష్ఠ ఉత్పత్తిని సాధించేటట్లే కాకుండా, పట్టి వ్యాపారస్తుల బారి నుండి రక్షణ పొందేటట్టు కూడా ఈ క్షేత్రాలు ఉపయోగపడుతున్నాయి.

పారిశ్రామికాభివృద్ధికి తగు విధంగా తోడ్పడగలమని శ్రీమతి ఇందిరా గాంధి వాగ్దానం చేశారు.

హైదరాబాద్‌లోనిప్రభుత్వవ్యవసాయక్షేత్రం 50 లక్షల రూపాయలకు పైగా లాభాలను ఆర్జించింది. ఇతర క్షేత్రాలు కూడా 30 లక్షల ఆదాయాలను దాటుతున్నాయి, అని శ్రీ కృష్ణా తెలియజేసారు.

ప్రభుత్వవ్యవసాయ క్షేత్రాలువ్యవసాయ ఉత్పత్తి విధానాలలోనే పెద్ద మార్పులు తెచ్చాయని ఆయన వివరించారు. ఉదాహరణకు మిజో కొండ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రంద్వారా ఆ పరిసర ప్రాంతాలన్నింటికి విద్యుచ్ఛక్తి సౌకర్యం ఏర్పడింది. కమ్యూనికేషన్ సౌకర్యాలు పెరుగు పడ్డాయి. ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాల విజయంకోసం తమిళనాడు వంటి రాష్ట్రాలు కూడా ఉత్సాహం చూపిస్తున్నాయి, అని ఆయన వివరించారు.

ప్రభుత్వవ్యవసాయ క్షేత్రాల విస్తీర్ణం సాధారణంగా సుమారు పది వేల ఎకరాల పరకు ఉంటున్నదనీ, ఆంధ్రప్రదేశ్ విషయంలో ఈ విస్తీర్ణాన్ని గణనికి తగ్గించడానికి సైతం తాము సిద్ధంగా ఉన్నామనీ శ్రీ ఎమ్. ఆర్. కృష్ణ చెప్పారు. ఐదు వేల ఎకరాలనూ ఒకే చోట కాకుండా కనీసం రెండు చోట్ల ఇచ్చినప్పటికీ తాము చెప్పినదానికి సిద్ధంగా ఉన్నామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వం పైఖరి ప్రోత్సాహకరంగా లేదని ఆయన వ్యాఖ్యానించారు.

మిజో విద్రోహులు, రజాకార్ల దాడిలో 11 మంది మృతి

చిటగాంగ్, మార్చి 6 (ఇ.ఎన్.ఏ)

చిటగాంగ్ కొండల ప్రాంతంలోని జండేర్‌బన్‌కు 96 కిలోమీటర్ల దూరంలో గల ధంచి బజార్‌వద్దగల పోలీస్ చెక్ పోస్టుపై మొన్న మిజో విద్రోహులు, రజాకార్లు దాడి జరిపిన సంఘటనలో ఆరుగురు పోలీసులతోసహా మొత్తం 11 మంది మృతి చెందినట్లు భావిస్తున్నారు.

రజాకార్లు మిజోవిద్రోహులు షాపులను లూటీచేసి, ధంచి బజార్‌కు సబ్‌డివిజనల్ ప్రధాన కార్యాలయానికి మధ్య కమ్యూనికేషన్లను త్రెంచివేసారు.

ఈ సంఘటనలో కర్ఫ్యూ ఒక పోలీసు మృతిచెందాడనిఐదుగురుకనిపించడంలేదని చిటగాంగ్ డివిజన్ పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ తెలియజేసారు.

ధంచిబజార్ హెడ్‌క్వార్టర్‌ను విద్రోహులు స్వాధీనం చేసుకున్నట్టు అనధికార వార్తల వల్ల తెలిసింది.

పోలీసు చెక్‌పోస్టు రజాకార్లు, మిజో విద్రోహుల అధీనంలో ఉన్నట్టు తెలిసింది.

భారతదేశానికి వ్యతిరేకంగా దాడిజరిపే నిమిత్తం ఈ మిజోవిద్రోహులు చైనాలో శిక్షణ పొందినట్టు భావిస్తున్నారు. బంగ్లాదేశ్ విముక్తి అనంతరం వీరు చిటగాంగ్ కొండ ప్రాంతాలలో దాగి ఉండి విధ్వంసక చర్చలు సాగిస్తున్నారు.

ఢిల్లీ యూనివర్సిటీ 4రోజులు మూసివేత

న్యూఢిల్లీ, మార్చి 6 (పి. టి ఐ.)

ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన కళాశాలలన్నింటిని నాలుగు రోజులపాటు మూసివేస్తూ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు నేడు ఉత్తర్వు చేశారు.

విదేశీ ప్రమాదం తొలగి పోలేదన ప్రధాని హెచ్చరిక

సుస్థిరమైన ప్రభుత్వాల ఏర్పాటుకు దోహదం చేయాలని అభ్యర్థన

లుధియానా, మార్చి 6 (పి.టి.ఐ)

దేశంలో ఎదుర్కొంటున్న తీవ్రమైన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొనవలసినదిగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు దేశ ప్రజలను కోరారు.

ఇటీవలి యుద్ధంలో పాకిస్తాన్‌పై సాధించిన విజయాన్ని యుద్ధవిరమణనుబట్టి నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఇక్కడికి 32 కిలోమీటర్ల దూరంలోగల జాగ్రావ ఎన్నికల సభలో మాట్లాడుతూ హెచ్చరించినట్టు కాన్పూర్‌దేశాలు భారత ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలుగచేసుకొనవయత్నిస్తున్నాయని ఒత్తిడి లేదలుస్తున్నాయని భారతదేశం తనపై ఒత్తిడులను తన వ్యవహారాలలో జోక్యం చేసుకొనడాన్ని సహించదని ఆమె ప్రకటించారు.

పంజాబ్‌లో ఇందిరాగాంధి ఎన్నికల సందర్భంగా పర్యటించడం ఇది రెండవ మారు.

పంజాబ్ వ్యవహారాలను ప్రస్తావిస్తూ ఇటీవలవరకు పంజాబ్ రాష్ట్రంలో బలహీనమైన ప్రభుత్వం ఉండెనని అది ప్రజా సంక్షేమానికి ఎక్కువగా పనిచేయలేక పోయినదని శ్రీమతి గాంధి అన్నారు.

సరిహద్దు రాష్ట్రమైన పంజాబ్‌లోనుస్థిరమైన ప్రభుత్వం కావాలని పంజాబ్‌కు కేంద్రం ఎట్టి సహాయాన్ని ఇవ్వలేదని అనడం సరికాదని ప్రధాని పేర్కొన్నారు.

కేంద్రప్రభుత్వం వ్యవసాయ మూలాలను స్వాధీనం చేసుకొనదలచడం లేదని పైగా రైతుల ఆర్థిక పరిస్థితిని బాగు చేయదలుస్తున్నదని శ్రీమతి గాంధీ అన్నారు. చిన్న రైతులకు ఆదాయం వస్తు. నోటీసులుఇచ్చే విధానాన్ని ఆమె విమర్శించారు.

రైతుల సంక్షేమానికి కృషి చేయవిదే ఆర్థిక అభివృద్ధి అసాధ్యమని ప్రధాని అన్నారు.

పంజాబ్ పారిశ్రామికాభివృద్ధికి తగు విధంగా తోడ్పడగలమని శ్రీమతి ఇందిరా గాంధి వాగ్దానం చేశారు.

17వ తేదీనుండి బంగ్లాదేశ్‌లో ప్రధాని పర్యటన

న్యూఢిల్లీ, మార్చి 6 (యు.ఎన్.ఐ)

బంగ్లాదేశ్‌లో రెండు రోజుల అధికార పరటనపై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ యీ నెల 17వ తేదీన ధాకా చేరుకుంటారు విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్‌తోసహా ఉన్నతాధికార ప్రతినిధివర్గం శ్రీమతి గాంధీ వెంట ఉంటారు.

బంగ్లాదేశ్‌లో శ్రీమతి గాంధీ పర్యటించడం ఇదే ప్రథమం.

ప్రధాని కార్యదర్శి శ్రీ హక్సర్, ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి శ్రీ పి. ఎన్. ధార్ కూడా ప్రధాని వెంట ఉంటారు.

దేశ స్వాతంత్ర్యాన్ని కైవశాలర్పించిన వారికి జోహార్లర్పించడానికిగాను శ్రీమతి గాంధీ ధాకా చేరిన వెంటనే షహీద్‌మినార్ సందర్శిస్తారు.

బహిరంగ సభలో ప్రసంగిస్తారు. బంగ్లాదేశ్ అధ్యక్షులు అబూసయ్యద్ చౌదరితోను ప్రధాని షేక్‌ముజిబుర్ రెహమాన్‌తోను చర్చలు జరుపుతారు.

నేడు మూడు రాష్ట్రాలలో పోలింగ్

న్యూఢిల్లీ, మార్చి 6 (పి టి ఐ)

రేపు మూడు రాష్ట్రాలలోని 229 నియోజక వర్గాలలో పోలింగ్ జరుగుతుంది.

అస్సాంలో 68 నియోజక వర్గాలలో బీహార్‌లో 80 నియోజక వర్గాలలో మహారాష్ట్రలో 81 నియోజక వర్గాలలో రేపు పోలింగ్ జరుగుతుంది.

కాంగ్రెస్‌కు 200 పైగా స్థానాలు రాగలవని సుబ్బారెడ్డి ఆశాభావం

[ఆంధ్రభూమి ప్రతినిధి]
నిజామాబాద్, మార్చి 6

కాంగ్రెస్‌పార్టీకి 200స్థానాలకుపైన లభిస్తాయని ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

ఇండిపెండెంట్లకు ప్రజల పూర్తి మద్దతు లేదనీ, కాంగ్రెస్ అభ్యర్థులకే ప్రజల మద్దతు ఉన్నదని ఆయన అన్నారు.

పరవాత, మారుగల నియోజకవర్గాలలో పర్యటించివచ్చిన శ్రీ సుబ్బారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ, ఈ విషయం చెప్పారు.

బొగ్గుగనులలో పోలింగ్ ఆపివేత

(మిగతా 2 వ పేజీలో)

ఎన్నికలపట్ల విద్యాధికుల అనాసక్త వైఖరి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 6

ఓ నుపత్తరాలకు ఒకవర్ణాయం వచ్చే విధానసభ ఎన్నికలు గతంలోవలె కాక ఈసారి ఎందుచేతనో అత్యంత నిరుత్సాహకర వాతావరణాన్ని ప్రస్తుటింపజేశాయి.

విద్యావంతులైన వోటర్లు ఈ ఎన్నికలపట్ల ఏమాత్రమూ ఉత్సాహాన్ని ప్రదర్శించక పోవటం ఎన్నికలకు పోటీచేస్తున్న అభ్యర్థులకుకూడా ఆసంతృప్తిని రగిలించింది.

నిన్న నగరంలో జరిగిన ఎన్నికలు వోటర్లలో ఈనిరుత్సాహాన్ని ప్రదర్శించాయి.

వోటింగ్ జరిగేరీతులను యథాలావంగా గమనించినప్పుడు కనపడిన విషయం కేవలం కార్యకర్తలూ, చదువురాని వారు మాత్రమే హెచ్చుగా పోలింగులో పాల్గొనటం.

పోలింగ్ కేంద్రాలను కొన్నింటి సందర్శించిన పత్రికా ప్రతినిధులు ఈ వాతావరణాన్ని చూచి విస్మయం చెందారు. పూర్వపు ఎన్నికల్లో పోలింగు ప్రారంభాన పొడుగాటి హామీల తోకలలాగా వోటర్లు బారులుతీరి నిలబడేవారు కాని ఈసారి ఎక్కడా పొడుగైన "క్యూ"లు కనబడలేదు. ప్రజలు గుంపులు

(మిగతా 2 వ పేజీలో)

దారితప్పిన ఇస్మాయిల్

(ఆంధ్రభూమి విలేకరి)
నిజామాబాద్, మార్చి 6

ఎ.సి.సి. అడ్‌హాక్ కమిటి అధ్యక్షుడు శ్రీ మహ్మద్ ఇస్మాయిల్ నిన్న ఇక్కడికి సకాలంలో చేరలేకపోయినందున వేచిఉన్న ప్రజలు నిరాశతో వెనుదిరిగిపోయారు.

శ్రీ ఇస్మాయిల్‌గాని ఆయన కారు డ్రైవర్‌కుగాని హైదరాబాద్‌నుండి నిజామాబాద్ వెళ్ళే మార్గంతెలియక పెద్దరోడ్డువెంట వెళ్ళారు. దారితప్పి తిరిగి తిరిగి నిజామాబాద్ చేరుకునే సరికి సమయం మించిపోయింది. సభ జరుగలేదు

మరునాడు ఉదయం ఆయన నిజామాబాద్ నుండి బోధన్ వెళ్ళారు. అక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగించి నిజామాబాద్‌కు వచ్చారు.

ఆయన నిజామాబాద్ చేరుకునే సరికి సాయంత్రం అయిదున్నర గంటలు దాటింది

ఎన్నికల నియమాన్నను సరించి బహిరంగ ప్రచారం నేడు ఐదున్నర గంటలతో ముగిసి పోయినందున, పోలీసు వారి సభకు అనుమతించలేదు.

ఎ క్స్ పో
ఎల్లప్పుడు వస్త్రాలలో కొత్త నమూనాల నందిస్తారు.
అదనపు ఆకర్షణ: ప్రతి వార బహుమతి పథకం
లక్కీ రొక్కం మేరకు కలిగివున్న వారికి
మూడు అందమైన బహుమతులుయివ్వబడును
మీకు నచ్చిన వస్త్రాలుకొని, అదృష్టం పుండేయెడల
ఉచిత బహుమతుల పొందండి:
ఎక్స్‌పో ఫాబ్రిక్స్
చీరెలు, సూటింగులు, డ్రెస్‌వస్త్రాల గొప్పప్రదర్శనం
సూపర్‌బజార్ పద్దు: నాంపల్లి స్టేషన్‌రోడ్, హైదరాబాద్

పంచాంగం

మంగళవారం మార్చి 7

శ్రీమన్మన్మథ నామసంవత్సర ఫాల్గుణ కృష్ణ పక్షమి రాత్రి గం 11-39 నిం॥ వరకు తదుపరి అష్టమి అనూరాధ రాత్రి గం॥9-28 నిం॥ వరకు తర్వాత జ్యేష్ఠ వ్యర్థం రాత్రి (తెల్లవారుఝామున) గం 3-31 నిం॥నుండి గం॥ 6-16 నిం॥ వరకు

దినమంతయు సర్వసాధారణముగా శుభము.

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగప్రయత్నములకూ, పెత్కులేవనకూ, స్త్రీకాకంగనంబంధ విషయములకూ, గృహవనతియందు మార్పులకూ, శుభము

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు తూములు కొనుగోలు చేయటకూ ప్రయాణములకూ, ఉద్యోగప్రయత్నములకూ, పెత్కులేవనకూ, బహిరంగ సభలకూ శుభము

వ్యాపారరంగం,- వెండిబంగారములు, పాత్రలు పేర్ల ధర పెచ్చుము నూనెలు, పూవులగింజలు వ్రత్తి, అనవసర ధనవ్యయధనముగా నుండును

ఆంధ్రభూమి

మంగళవారం, 7 మార్చి 1972

తొలిదశ పోలింగ్ వెలగిన దీపం

రాష్ట్రంలో మొన్న జరిగిన ఎన్నికల తొలిదశ పోలింగ్ అనుభవాల రీత్యా, రేపటి రెండవదశ పోలింగ్ సందర్భంలో [8వ పేజీ] ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అధికారులూ, సిబ్బందీ, మరీ మరీ మెలకువగా ఉండి, కట్టుదిట్టాలు చేస్తారని ఆశించాలి - చెదురుమదురు స్వల్ప సంఘటనలు మినహా మొదటి ఘట్టం ప్రశాంతంగా గడిచింది - వీరాల వట్నానికి సమీపంలోని చినగంజామ్ దుర్ఘటన మాత్రం బాలా విషాదకరం - ఉత్సాహం మితిమీరిన రెండు ముఠాల వారు దీక్కొన్నారు.- పరిస్థితి అదుపులో పెట్టడానికి పోలీసులు బందూకులు పేల్చారట - ఒక వ్యక్తి మరణించాడు - మరొకడు తీవ్రంగా గాయపడ్డాడు.

మరణానికి దారితీసిన సంఘటన అదొక్కటే - బతేమా తం:- అదేమి సంతృప్తి?- ఒక్క సంఘటన బానా శాంతి వాతావరణానికి భంగం తెచ్చిందికదా:- వ్యక్తులు అమాంతం ఉద్రేకానికి ఏక్షణంలో లొంగిపోయి వశం తప్పుతారో ముందుగా, ఊహించడం అసాధ్యం - కానీ: తగినంత సిబ్బంది పతిచోటా ఉండి, ఆ సమత్తంగా వ్యవహరిస్తే, ఉద్రేకాలను అంకురంలోనే అదుపులో పెట్టవచ్చును- ప్రమాదాలు ముందుగా వార్నింగ్ యిచ్చి, జరుగవు - అందుకనే ఏర్పాట్లన్నీ పకడ్బందీగా జరగాలి- "బ్యాలెట్" సమరంలో 'బులెట్'లకు తావులేదు

పార్టీలూ, అభ్యర్థులూ, వారి అనుయాయులూ, నిగ్రహం పాటించి వజలతోనూ పోలింగ్ అధికారులతోనూ, సహకరించాలి - [illegible] విధాన సభలకు "ఐదవ [illegible] జరుగుతున్నది.- రాజకీయ వ్యవహర్తలకు ఇప్పటికైనా పృథక్ పరిజ్ఞానం అలవడకపోతే మన ప్రజాస్వామ్య ప్రియత్వాన్ని తలుచుకుని మురిసిపోవడం అనవసరం. ఒకరు మరణించినా, పది మంది మరణించినా, వ్యత్యాసం సంఖ్యావరమై, మరేగాని గుణాత్మకమైనది కాదు

రేపటి పోలింగ్ అవస్థలుతులు లేకుండా ముగిస్తుందనీ, ముగిసాలనీ, ఆశించుదాము

సరే, మొన్నటి పోలింగ్ గురించి కొన్ని తప్పులు తిప్పులుగా వార్తలు తెలుపబడ్డాయి.- కొన్ని కీలకమైన నియోజకవర్గాలను మినహాయిస్తే, తక్కినచోట్ల, వోటర్లు తండోపతండాలుగా ముందుకు రాలేదని వార్తలనుబట్టి తెలుస్తున్నది:- మొత్తం రాష్ట్రాన్ని తీసుకుంటే, వోటు హక్కు వినియోగించుకున్నవారి అంకె దామాషాన 45/50 శాతం ఉంటుదన్నారు - 50 శాతం దాటలేదట - 98 శాతం వోటర్లు పొల్గొన్న కేంద్రాలూ, పది శాతం మించని "బూత్"లూ, ఉన్నాయి:- అలాంటి ఉదాహరణలకు ప్రత్యేకతలను ఆపాదించడం అనవసరం- పిట్టకథలూ, ఉపాఖ్యానాలతో సత్యాన్వేషణ సాధ్యం కాదు- ప్రజలు ఏలా అనుస్పందించారు:- ఆయా వర్గాల మనోగత భావాలేమిటి:- ప్రేరణలెటువంటివి:- శాస్త్రీయదృక్పథంతో పరిశీలించాలంటే, మాటవరి సంవత్సరాల వందు మునిలిది వోటు వేసిందనీ, "మా అమ్మకు వోటు వేస్తాను"- అని ఎవడో అరిచాడనీ, తెలియచేసే ఉదంతాలను పోగుచేయడం దండుగ.- తమాషాల సేకరణ కాలక్షేపానికి మాత్రమే పనికొస్తుంది

వోటు హక్కు వినియోగించుకున్నవారి సంఖ్య 50 శాతం కాకులేదంటే అర్థమేమిటి:- వోటర్లను ఒకానొక నిర్లిప్తభావం ఆవహించింది - తొలిదశలో 144నియోజకవర్గాలకు జరిగినపోలింగ్‌లో, "నగానికినగం వయోజనుల" అభిప్రాయమేమిటో తెలియదు.- బహుశా వాళ్లకు ఎటువంటి అభిప్రాయాలూ లేవా: ఎవరు గెలిచినా, ఓడినా, అధికారంలోకి ఎవరొచ్చినా వాళ్లకూ కాతరులేదా:- రాజకీయాలపట్ల నమ్మకం కోల్పోయారా?

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలోని అత్యంత ప్రముఖమైన బలహీనత యిదే - సగానికి పైగా వయోజనులు దూరంగా ఉంటారు - "పోల్"అయిన వోట్లను బాలా మంది పంచుకుంటారు:- అందులో మెజారిటీ వోట్లు వచ్చిన వ్యక్తి, అక్కడి ప్రజలందరి ఆమోదాన్నీ సంపాదించినట్లు లెక్క - నిజానికి మెజారిటీ ప్రజలు అసలు ప్రాతినిధ్యానికి వ్యతిరేకులు కావచ్చును.- యిది నిండైన "ప్రజావాణి" ఏలా అవుతుంది:-

కానేకాదు - బతే, యీ సమస్యకు పరిష్కారం లేదు:- ఎన్నటికీ ఉండబోదు - వ్యవస్థాపరంగా ఎన్ని మార్పులు చేసినా, శాస్త్రీయమైన విధానం దొరకదు.- అభ్యర్థులకు పోటీ చేసే స్వేచ్ఛా, వోటేవేసే హక్కు వయోజనులకూ యిచ్చాక, ఫలితాన్ని "ప్రజా బాజీ"గా స్వీకరించాలి.- ఉభయులకూ స్వేచ్ఛాయుతమైన అవకాశం యివ్వడమే ప్రజాస్వామ్యం - ఆ విధంగా చూస్తే ఇది సమగ్ర ప్రజాస్వామ్యం కాదనడానికి ఆస్కారంలేదు.- ప్రజలు ముందుకు రావాలి:- తమ బాధ్యతను గ్రహించాలి - ఆ మేరకు లోపం రాజకీయ పార్టీలది కాదు.- ప్రతుత్వానిది అంతకంటె కాదు

ఈసారి ప్రజలలో ఉత్సాహం అంతగా రాలేదు - అంటేత కాదా ఎక్కువ మంది అభ్యర్థులుండి, చాలాతక్కువ శాతంపోలింగ్ జరిగిన నియోజకవర్గాలలో, అంచనాలు తప్పిన, ఎవరూ ఊహించని, ఫలితాలు రావచ్చును

ఆకాశవాణివారు 60 శాతం వోట్లు "పోల్" అయినట్లు చెప్పారుగాని, జంటనగరాలనూ, పరిసర ప్రాంతాలనూ, స్వయంగా తిలకించినవారికి దాఖలా కనిపించలేదు - అంతా "మందకొడి"గా కనిపించింది

వోటింగ్ విధానంలో ప్రవేశపెట్టిన కొత్త పద్ధతివల్ల, యీసారి "దొంగవోట్లు" వెయ్యడానికీ, వేయించడానికీ ఆస్కారం యించుమించు లేకుండా పోయింది - ఒక అవినీతిని దాదాపు అరికట్టారనే చెప్పాలి - బ్యాలెట్ పత్రం "కౌంటర్ ఫాయిల్"మీద వోటరు సంతకం, లేదా వేలిముద్ర, తీసుకోవడం కొత్తపద్ధతి - దెబ్బతో చాలా మంది భయపడ్డారు- సాహసికులెవరైనా మోసం చెయ్యడానికి ప్రయత్నించినా, దొంగపేరు చెప్పినట్లు అనుమానంవస్తే, అలాంటి వ్యక్తిని యిరుగుపొరుగూ వివరాలడిగేసరికి తడబాటు తప్పదు - ఎందరో కలిసి "లాలూచీ" అయితేగాని, దొంగవోట్లు వేయించడం కుదరదు.- నగరాల్లో, పట్నాలలో, "లాలూచీ"లు కష్టసాధ్యం - గ్రామీణ ప్రాంతాలలో రెండే రెండు అవకాశాలున్నాయి - పెత్తందార్లు లాలూచీ అయితే, దొంగ వోట్లు నూటికి నూరుపాళ్లూ వేయించగలరు - లేదా, ఒక్క వోటైనా అసాధ్యం - మధ్యే మార్గం లేదు [బహుశా తీకరణ వాంఛనీయం కాదు - శత కోటి అపాయాలకు అనంతకోటి ఉపాయాలుంటాయి]

నగరంలో బహుశా కొన్ని ఒట్టణాలలో, 'పరదా' మహిళలు యితరుల వోట్లను నిరాఘాటంగా వేయగలరు.- మహిళలకు ప్రత్యేకంగా కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో, పరదా ధరించిన మహిళలు ఎవరెవరో గుర్తుపట్టడంకష్టం - ప్రశ్నించడం సాధ్యం కాదు

మొన్నటి పోలింగ్‌లో, సాంఘిక శాస్త్రంతోనూ, సమాజంలోని కొన్ని యథార్థ పరిస్థితులతోనూ, అంతోయింతో పరిచయం ఉన్నవారికి ఒకటి రెండు విచిత్ర అంశాలు కనిపించాయి - పొలింగ్ కేంద్రాన్ని నెలకొల్పిన స్థలానికిసైతం "ఆకర్షణ, వికర్షణ" మహిమ ఉంటాయని సూక్ష్మ పరిశీలనలు గమనించగల్గారు - ఉదాహరణకు,- ఒక కేంద్రాన్ని కుటుంబనియంత్రణ కార్యక్రమానికి సంబంధించిన భవనం ఆవరణలో పెట్టారనుకుందాము - కుటుంబనియంత్రణ పట్ల మతపరమైన అభ్యంతరాలున్న వోటర్లు-ముఖ్యంగా మహిళలు-అందులో అడుగు పెట్టడానికి నిరాకరిస్తారు - వోటు హక్కును వినియోగించుకోవాలనే సంకల్పానికి స్పష్టత చెపుతారుగాని, అలాంటి కేంద్రం మొహం చూడరు.- సెక్యులర్‌రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, వాటిగురించి మాన్యులు ఎంత ఘోషించినా, ఆచరణదగ్గరకు వచ్చేసరికి మతానికి మతమూ, కులానికి కులమూ, వోటు చేస్తున్నది - యథార్థం రాజకీయవాదులందరికీ తెలుసును:- అంచేత పోలింగ్ కేంద్రాలను నిర్ణయించడంలో, కుల, మత, విశ్వాసాలూ, పేరణలూ, జ్ఞాపకం రావడానికి అవకాశంలేని "తటస్థ" కేంద్రాలను ఎంపిక చేయ్యాలి - ప్రతి ఎన్నిక సమయంలోనూ కొత్త, కొత్త అంశాలు పరిశీలకుల అనుభవంలోకి వస్తూంటాయి

మణిపూర్‌లో పోలింగ్ అధికారులపై నాగా విద్రోహుల కాల్పులు

ఒకని మృతి ఇద్దరికి గాయాలు

ఇంఫాల్, మార్చి 6 (యు ఎన్ ఐ)

మణిపూర్‌లోని కొన్నిప్రాంతాలలో జరిగిన తొలిరోజు పోలింగ్ దౌర్జన్యకాండకు దారి తీసింది మణిపూర్ పశ్చిమజిల్లాలోని ఒకనియోజకవర్గంలో నేడు ఉదయం పోలింగ్ ప్రారంభంకావడానికి ముందు కొందరు నాగావిద్రోహులు పోలింగ్ అధికారులకు కావలివెడుతున్న సి ఆర్ పి దళంపై కాల్పులు జరపగా ఒకవ్యక్తి మరణించారు మరి ఇద్దరు గాయపడ్డారు

యేడ్గితల గ్రామంలో ఎన్నికల బహిష్కరణ

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, మార్చి 6

నిజామాబాద్‌జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని యేడ్గితలగ్రామంలో ప్రజలెవ్వరూ వోటు చేయలేదు

ఏకాజకీయపక్షానికి చెందిన నాయకులు కూడా తమ గ్రామ ప్రజలను కష్టనష్టమయంలో ఆదుకోలేదని అందువల్ల తాము ఎన్నికలను బహిష్కరించామని వీరు తెలిపారు

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని గాంధారి గ్రామంలో మొత్తం రెండువేల మంది వోటర్లలో 260 మంది వోటర్లు మాత్రమే తమ వోట్లను వినియోగించారు

మహారాష్ట్రలో 81 నియోజక వర్గాలలో నేడు పోలింగ్

బొంబాయి, మార్చి 6 (పి టి ఐ)

మహారాష్ట్రలో రేపు 81 నియోజక వర్గాలలో జరిగే పోలింగ్‌లో కాంగ్రెస్ ప్రతిపక్షాల నుండి తీవ్రమైన పోటినిపదుర్కొవలసి వస్తుంది

ఇప్పటివరకు విధాన సభలలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న పెజంట్స్ వర్కర్స్ పార్టీ సోషలిస్టుపార్టీ 58 నియోజక వర్గాలలోను పోటీ చేస్తున్నారు మొత్తం 81 నియోజకవర్గాలలోను కాంగ్రెస్ తన అభ్యర్థులను నిలిపింది రేపు పోటీ చేస్తున్న వారిలో వి పి. నాయక్ మంత్రివర్గంలోని ముగురు సభ్యులున్నారు, సిపిఐ జరిగిన మొదటి, రెండవ పోలింగ్‌లో పాల్గొన్న ఆయన మంత్రివర్గంలోని 18 మంది సభ్యులు పోటీ చేస్తున్న నియోజకవర్గాలున్నాయి

జనసంఘం రేపు పోలింగ్ జరిగే నియోజక వర్గాలలో 96 స్థానాలకు పోటీ చేస్తున్నది

గొడవ సంభవమని సూచిస్తున్న ప్రకటన

కాశ్మీర్ గురించి నిక్సన్-చౌ ప్రస్తావనపై ప్రధాని ఇందిర వ్యాఖ్య

న్యూఢిల్లీ మార్చి 6 (పి టి ఐ)

నిక్సన్ చౌఎన్‌లై సంయుక్త ప్రకటన ఏదో "కుతంత్రాన్ని" సూచిస్తున్నదని శ్రీమతి ఇందిర నిన్న ఇక్కడ అన్నారు

"మన అంతరంగిక వ్యవహారాలలో ఇతర దేశాలకు ఏమీ నిమిత్తంలేదు" అని ఆమె మెహ్రౌలిలో ఒక బహిరంగసభలో ప్రసంగిస్తు అన్నారు

పరిష్కారమైన కాశ్మీర్ సమస్యను నిక్సన్-చౌఎన్‌లై చర్చలలో చానా తిరగదోడటంవల్ల శ్రీమతి ఇందిర విచారం వెలిబుచ్చారు

భారతదేశం బలపడటం ఇతరదేశాలకు యిష్టంలేదని అందువల్లనే అవి మన అంతరంగిక వ్యవహారాలలో తోక్యం చేసుకుంటున్నవని ఆమె అన్నారు

మన ప్రధాన ఆశయాలు, విధానాలు మార్చుకోవలసిన అవసరం లేనంతకాలం ఇండియా అమెరికాతో స్నేహాన్నే వాంఛిస్తున్నదని తెలియ జేసామని, అయితే వారు మాత్రం దీనిని విస్మరించి మనం అంతరంగిక విధానాలలోను, విదేశాంగ విధానాలలోను వారి ఆలోచనా విధానాన్నే అనుసరించాలని భావిస్తున్నట్లు కన్పిస్తున్నదని శ్రీమతి ఇందిర పేర్కొన్నారు

దీనిని ఆమోదించడం మనకు సాధ్యం కాదని ఆమె స్పష్టం చేసారు

సమస్యలను పరిష్కరించుకుని శాశ్వత శాంతి సాధించే నిమిత్తం పాకిస్తాన్ ధైర్యం తెచ్చుకుని ఇతర దేశాల సాయం లేకుండా ఇండియాతో చర్చలు జరిపేందుకు సిద్ధం కావాలని ఆమె సూచించారు

వీక్షకు ముస్లింల సమస్యలు ప్రస్తావించారు భారత జాతీయోద్యమం నాడున వారిని మన దేశానికి రప్పించే ప్రసక్తిలేదని ఆమె జవాబుకు సమాధానం చేసారు

ముస్లింలు ఇతర మైనారిటీల వల్ల జనసంఘ్ చూపుతున్న ఆందోళన కేవలం ఎన్నికల ఎత్తుగడ అని ఆమె అన్నారు

ముస్లింల వల్ల కాంగ్రెస్ ఉదారభావంతో వ్యవహరిస్తున్నదని ఇటీవలి వరకు అంటూ వచ్చిన జనసంఘ్ ఎన్నికల తరువాత ముస్లిం వ్యతిరేకతను తిరిగి ప్రారంభిస్తున్నదని ఆమె పేర్కొన్నారు

కేంద్రంలో కాంగ్రెస్ మైనారిటీలో ఉన్నందున ఆ ఎన్నికలలో ప్రతిపక్షాల అభ్యర్థులను ఎన్నుకోవాలన్న జనసంఘ్ వాదాన్ని ఆమె హేళనజేసారు రాష్ట్రాలలో సుస్థిరత, కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వాల సహకారం అత్యంతావశ్యకమని ఆమె అన్నారు ప్రతిపక్ష ప్రభుత్వాలు ఆయా రాష్ట్రాల ప్రజలకు క్షేమానికి మత్స్య అపోహలు సృష్టించాయని ఆమె ఆరోపించారు

మణిపూర్‌లో 19 నియోజకవర్గాలలో పోలింగ్ పూర్తి

ఇంఫాల్, మార్చి 6 (పిటిఐ)

00 స్థానాలుకల మణిపూర్ విధాన సభకు నేడు జరిగిన మొదటి విడత పోలింగ్‌లో గిరిజనులు తమసాంప్రదాయక మెనదుస్తులు ధరించి ఆత్యంతఉత్సాహంగా పాల్గొన్నారు ఈరోజు 19 రిజర్వు నియోజకవర్గాలలో పోలింగ్ జరిగినది ఈనియోజకవర్గాలలోటర్ల సంఖ్య 88868 వర్షంకారణంగా ఉదయం పోలింగ్ మందకొడిగా సాగినది తర్వాత ముమ్మరంగా పోలింగ్ జరిగినది

ఈ 19 స్థానాలకు మొత్తం 44 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు

పోలింగ్ ప్రశాంతంగా క్రమబద్ధంగా బాలాచోట్ల జరిగినది కొన్నిస్థలాలలో నాగా దుండగులు ఇబ్బందులు సృష్టించడానికి ప్రయత్నించారు

అన్నాకి వైఖరి

(1వ పేజీ తరువాయి)

కూడి నిలుచుండిన చోట్ల కూడా ఉత్సాహవంతంగా ఎవ్వరూ మాట్లాడుకొనటం కనిపించలేదు

పోలింగ్‌రోజువే కాక అంతకు ముందు రోజుల్లో కూడా ఎన్నికలను గురించిన ఉత్సాహం ప్రజలలో ఎక్కడా కనిపించలేదు ఈ పరిణామంపట్ల కొందరు ఏమాత్రము విస్మయం చెందకుండా చేస్తున్నప్పటికీ వోటర్లలో అకస్మాత్తుగా ఇంతటి నిస్పృహ ఎందుకని ఆవరించిందో తెలుసుకోవాలని కొందరైనా ప్రయత్నిస్తారు

వోటర్లకు ఎన్నికలపట్ల కలిగిన అసంతృప్తిని ఈ ఎన్నికలో ధృవపరచాయని కొందరు రాజకీయ పరిశీలకులు అన్నారు

ఈ నిస్పృహకు కారణాలేమై ఉంటాయ అని యెరిస్తా మా ఆంధ్రభూమి విలేకరి కొందరు విద్యావంతులతో ఈ విషయాన్ని గూర్చి క్లుప్తంగా చర్చించారు

వారి నిస్పృహకు అనేక కారణాలు చెప్పారు కాని వారిలో అధికభాగం వెలువరించిన అభిప్రాయం-1 ఇప్పుడువున్నికలకై పోటీ చేస్తున్న వ్యక్తులో ప్రజా ప్రతినిధిగా ఉండే అర్హతలు ఒక్కడిలోనూ లేవు అని మాత్రమే

కొంతమంది మాత్రం "ఈ ప్రజా ప్రతినిధులు ఎన్నికల సమయంలో తప్ప ఇంకెప్పుడూ వారి ముఖం మనకు చూపించరు అన్నారు

"వోటు వేయటం నీ ధర్మం అని అనటమే తప్ప ఎన్నికైన ప్రజా ప్రతినిధులు తమ నియోజకవర్గాల ప్రజల బాగోగులను గూర్చి తర్వాత ఒక్కక్షణమైనా ఆలోచించలేరు అని కొంత మంది సూటిగా ప్రశ్నించారు

"నేను ఇవ్వాళ ఒక పార్టీ అభ్యర్థికి వోటు వేస్తాను అతడు గెలుస్తాడు కాని తర్వాత అతడు తన పార్టీని మార్చివేసి కన్నెట్లయితే ఎవరం అతని దగ్గరకు ఏ సహాయానికైనా ఎలా వెళ్లగలుగుతాం? ఈ నాటి ప్రజా నాయకులెవ్వరినీ విశ్వసించి ప్రయోజనమే లేదనివిస్తున్నది" అని మరో వ్యక్తి అన్నారు

ఇలా చాలా మంది ఈ ఎన్నికలకంటే విసుగుచెందిపోయి వోటింగ్‌లో పాల్గొనకుండా దూరంగానే ఉండిపోయారు

"మేం ఎన్నో సంవత్సరాలుగా ఎన్నికలలో పాల్గొని ప్రజా ప్రతినిధుల కోసం వోట్లు వేస్తూనే ఉన్నాం కాని మా వారి సమస్యలన్నీ ఎప్పటి కప్పుడు యిదా స్థితిలోనే ఉండి పోతున్నాయి అన్నారు మరి కొందరు

"ఎనభై శాతం గౌరవమంతా పోలింగ్ రోజునే ఉండి- అదివార్తయిన మరుక్షణం నుండీ మర్చిపోవటం వెనెవరో అన్నట్లుగానే వ్యవహరిస్తారు అల్పపు ప్రజా సాయకులు" అని ఒకపెద్దాయన పోలింగ్ బూత్ వద్ద అన్నారు

పోనీ మహిళా వోటర్ల దృక్పథం ఎలా ఉందో అని మా ఆంధ్రభూమి ప్రతినిధి వారి అభిప్రాయం "ఎవళ్లు ఎన్నికలో గెలిచినా మనకేం లాభముంటుందండీ! ఇలా ఎన్న సెంటవడి వోట్లు వేయించుకొనే దాకా ఎంతో ఆదరణతో ఆత్యతలో వ్యవహరించిన ఈ ఎన్నికల నాయకులలో పిళ్ళఇబ్బందిని తొలగించటానికి గాని వస్తువుల ధరలు పెరిగిపోకుండా అరికట్టటానికిగాని ఏ ఒక్కడూ కృషిచేయడు ఎందుకు: ఈ ఎన్నికలవల్ల ఏం లాభం" అంటూ వేదనవివరించి ప్రశ్నించారు తప్పుకున్నారు చాలామంది మహిళలు

వోటర్లలో ఈ విధమైన నిస్పృహసేర్పడటం ప్రజాస్వామ్య ప్రయోజనాలకే భంగకరం కావచ్చు రాజకీయ నాయకులు ఈ విషయాన్ని గూర్చి సక్రమంగా పరిశీలించి ప్రజలకు సంతృప్తికలిగించే పరిణామాలు పరిపాలనా విధానాలలో తీసుకొని రావటం తప్పనిసరి కావచ్చు

15వ తేదీలోగా అన్ని రాష్ట్రాల ఫలితాలు ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 6 (పిటిఐ)

మార్చి పదకొండవతేదీన మహారాష్ట్ర మైసూరు, గుజరాత్ రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు పూర్తిగా ప్రకటిస్తారు పోస్టల్ లెక్కింపు అదేరోజు ప్రారంభమవుతుంది ఒకేరోజుతో లెక్కింపు పూర్తిచేస్తారు

మరునాడు ఆంధ్రప్రదేశ్, అస్సాం రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు పూర్తిగా ప్రకటిస్తారు హిమాచలప్రదేశ్ ఫలితాలు దాలాఎరకు 12వతేదీన ప్రకటితమవుతాయి

పదకొండవతేదిన ప్రారంభమయి నాలుగురోజులు సాగే ఎన్నికల ఫలితాల ప్రకటన కార్యక్రమాన్ని ఎన్నికల కమిషన్ నేడు ప్రకటించింది

పదకొండవ తేదీన ఆంధ్రప్రదేశ్‌లో 156, అస్సామ్‌లో 20 గుజరాత్‌లో168 హిమాచలప్రదేశ్‌లో 32 మహారాష్ట్రలో 267, మైసూరులో 216 స్థానాల ఫలితాలను ప్రకటిస్తారు

ఆంధ్రప్రదేశ్‌లో 114, అస్సామ్‌లో92 బీహార్‌లో 192 హర్యానాలో 60, హిమాచలప్రదేశ్‌లో 32, మధ్యప్రదేశ్‌లో 186, మణిపూర్‌లో 27 పంజాబ్‌లో 62, రాజస్థాన్‌లో 106, పశ్చిమబెంగాల్‌లో 8, ఢిల్లీలో 56, గోవా దయ్యూడామన్‌లలో 16 స్థానాల ఫలితాలను 12వ తేదీన ప్రకటిస్తారు

బీహార్‌లో 126, హర్యానాలు 21, హిమాచల ప్రదేశ్ 1, మధ్యప్రదేశ్‌లో110, మణిపూర్‌లో 31, పంజాబ్‌లో 41, రాజస్థాన్‌లో 77, పశ్చిమ బెంగాల్‌లో 131, గోవా దయ్యూడామన్‌లో 14 స్థానాల ఫలితాలను 13వ తేదీన ప్రకటిస్తారు

ఆ మరునాడు మణిపూర్‌లో 1, త్రిపురలో 60 పశ్చిమ బెంగాల్‌లో 101, స్థానాల ఫలితాలు వెల్లడి చేస్తారు

పశ్చిమ బెంగాల్ మిగతా 45 స్థానాల ఫలితాలు 15వ తేదీన ప్రకటిస్తారు

పంజాబ్‌లో అనుకూల వాతావరణం

కాంగ్రెస్‌కు

చండీగఢ్, మార్చి 6 (యు ఎన్ ఐ)

పంజాబ్‌లో ఎన్నికల ప్రచారం ఉధృతస్థాయిని అందుకున్నది. గురువారం సాయంత్రం 5 గంటలకు ప్రచార కార్యకలాపాలన్నీ ఆగిపోతాయి శనివారంనాడు పంజాబ్‌లోని 70 లక్షల మందికిపైగా వోటర్లు పోలింగ్‌లో పాల్గొంటారు

కాంగ్రెస్, అకాలీదళ్ పార్టీల మధ్య ప్రధానంగా పోటీ జరుగుతున్నది పంజాబ్‌లో మొత్తం 104 నియోజక వర్గాలు ఉన్నాయి ఒక నియోజక వర్గంలో కాంగ్రెస్ పోటీ లేకుండా వెళ్లింది

కాంగ్రెస్ అభ్యర్థులు 88 నియోజకవర్గాలలో పోటీ చేస్తున్నారు

పంజాబ్‌లో మొత్తం మీద గాలివాటం కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నదని పిటిఐ వార్తా సంస్థ తెలియజేస్తున్నది

ఎట్టాలు, నగరాలలో లౌడ్ స్పీకరతో సమ్మురంగా ప్రజలు [illegible]

బస్సులపైన, గోడలపైన పోస్టర్లు విరివిగా అంటించారు

రెండవ ఘట్టం పోలింగ్

(1వ పేజీ తరువాయి)

డి ఎస్ కె అభ్యర్థి ఒకరు రంగంలో ఉన్నారు

ప్రస్తుతమంత్రులు ఏడుగురు శ్రీయుతులు కాకాని వెంకటరత్నం (పుయ్యూరు), రామలింగరాజు (రాజోలు) చల్లా సుబ్బరాయుడు (తాడేపల్లి), ఇబ్రహీం అలీఅన్సారీ (మహబూబ్‌నగర్), అక్కిరాజు వాసుదేవరావు (పుణ్యపురం), బత్తినసుబ్బారావు (కడియం) శ్రీమతి ఎర్రబాల్యాంకరెడ్డి (గోరింట్ల)లు పోటీచేస్తున్న నియోజకవర్గాలలో రేపు తేదీన పోలింగ్ జరుగుతుంది

మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ కె వి సర్వింగిరావు (లక్కెట్టిపేట), మాజీ మంత్రులు శ్రీయుతులు కె వి నారాయణరెడ్డి (కమలాపురం) సాగి సూర్యనారాయణరాజు [నరసాపట్నం] టి వి రాజులు, [గోపాలపురం రిజర్వు] వి సి ప్రధాన కార్యదర్శి శ్రీ కె వి కేశవులు, వి సి కోశాధికారి శ్రీ బాట్టం శ్రీరామమూర్తి పోటీ చేస్తున్న నియోజకవర్గాలలో కూడా 8వ తేదీన పోలింగ్ జరుగుతుంది

మహిళలలో శ్రీమతులు టివరం జయప్రద [పిఠాపురం] రెడ్డి రత్నమ్మ [రామాయపేట] ప్రభావతీగంగాధర్ [సిరిమానాడు] కె స్వరాజ్యలక్ష్మి [కొండపి] బొప్పిశెట్టి పతి [మార్కుపురం] పోటీచేస్తున్న నియోజకవర్గాలు కూడా రెండవ విడత పోలింగ్ జరిగేవాటిలోనే ఉన్నవి వీరంతా కాంగ్రెస్ అభ్యర్థులే

ప్రస్తుత కానూనమ్మలు శ్రీ రాజారామ్ (బాల్కొండ) శ్రీ శివరావు షెట్కార్ (నారాయణ్‌ఖేడ్) శ్రీ ఎస్ పి దేవసేన (బోత్) శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల) శ్రీ టి వి రామయ్య (అలంపూర్ రిజర్వు) శ్రీ స్వర్ణలేవయ్య (సర్వేపల్లి రిజర్వు) శ్రీ టి అప్పారావు (తామి)లు పోటీ చేస్తున్న నియోజకవర్గాలలో కూడా 8వ తేదీన పోలింగ్ జరుగుతుంది

ఈ మొత్తం 126 నియోజక వర్గాలలో మొత్తం 448 మంది అభ్యర్థులు ఎన్నికల రంగంలో ఉన్నారు వీరిలో 80 నియోజక వర్గాలలో ముఖాముఖి పోటీ 47 నియోజకవర్గాలలో ముక్కోణపు పోటీ జరుగుతుంది నలగొండజిల్లా తుంగతుర్తి నియోజక వర్గంలో మాత్రం తొమ్మిది మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు.

నగరంలో నీటి ఎద్దడి

ఆర్యా

నగరంలోని సైదాబాద్‌లో కుళాయిల నుండి నీరు సమయానికి వదలకపోవడం ఎలాగ ఇక్కడి ప్రజలు నానా ఇబ్బందులకు గురికావలసివస్తుంది కుళాయిలనుండి నీరు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు ఆగిపోయిందో కూడా ఎవరికి తెలియకుండావుంది

ఒక్కొక్కసారిఅనుకోకుండా కుళాయిలన్నీ "బంద్" అవుతుంటాయి అక్కడి సిబ్బందికి ఈ విషయమై అడిగినా ఫలితం లేకపోయింది అవసరంవున్న సమయాలలో నీరు రాదు కాని రాత్రిళ్లు వృధాగా నీరు ఎదులుతాయి కనుక రాత్రి సమయాలలో నీరు వదలక ఉదయం, సాయంత్రం నీరు వదలి నీరు రాని సమయాలలో హెచ్చరికలుచేసి మా ప్రాంతపు ప్రజల ఇబ్బందులను తొలగించవలసిందిగా అధికారులకు తెలియచేయగలరు

ఇ రాజలింగం

సైదాబాద్

* * *

[2]

ఆర్యా,

లాలాపేట, శాంతినగర్ ప్రాంతాలలో మంచినీటి కొళాయిలు లేక ఈ ప్రాంత ప్రజలకు త్రాగుటకు, గృహ అవసరాలకు నీరులేక చాలా కష్టమవుతున్నది ఈ ప్రాంత ప్రజలు ప్రతిరోజూ బావిలోనుండి నీరు తెచ్చుకోవలసి వస్తున్నది ఈ ప్రాంతానికి కొళాయిల గురించి పైపులువేసి కనీసం రెండు సంవత్సరాలుకావస్తోంది కొళాయిలకు కనెక్షన్ ఇంతవరకు ఇవ్వలేదు వేసవి కాలం ప్రారంభమైతే ప్రజలు నీటికొరకు మరింతగా ఇబ్బంది పడవలసివస్తుంది కావున ఉన్నతాధికారులు ఈ విషయాన్ని గుర్తించి వెంటనే కొళాయిలకు కనెక్షన్ ఇవ్వించగలరని ఆశిస్తున్నాము

ఎస్ వెంటయ్య
వి మల్లేశ్

శాంతినగర్
సికింద్రాబాద్

* * *

[3]

ఆర్యా,

ధావుని, బల్లగూడ, గొల్లగూడ ప్రాంతాలలో నీటి కొరత చాలా తీవ్రంగా ఉన్నది ఈ ప్రాంతంలో 75శాతం ఇళ్లలో నీళ్లు లేవు వీధులలోని నల్లాల నుండి బిందెడు నీళ్ళు తెచ్చుకోవడానికి అరగంట ఎదురుచూస్తున్నది పైగా వీధి నల్లాలలో ఉదయం 5 నుండి 8 దాకా తిరిగి సాయంత్రం 4 నుండి 7 గంటల వరకు మాత్రమే నీరు వస్తున్నది అదివరాలు ఎండుగ దినాలలో కూడా యీసమయాలలో మార్పు ఉండటం లేదు

ఈ ప్రాంతంలోని సిటిమెయిన్ గొట్టాలు 20-30 సంవత్సరాల క్రితం వేసినవి ఈ చిన్న గొట్టాలు కుండి ఇటీవల అనేక కొత్త కనెక్షన్లు ఇవ్వడంతో నీటి ధార బాగా తగ్గి బిడి పోయినది అధికారులు తక్షణం తగు చర్యలు గైకొని యీ ప్రాంతం నీటి సరవరా పరిస్థితి మెరుగుపరచాలని విజ్ఞప్తి

టి వీరాస్వామి

ధావుని, హైదరాబాద్-28

* * *

భువనగిరిలో పశువుల ఆహారం

ఆర్యా,

గత 6 మాసములనుండి పశు ఆహార మిశ్రమ కర్మాగారము భువనగిరిలో తయారుచేస్తున్న

రాష్ట్రంలో తొలిఘట్టంలో 50 శాతం మేర పోలింగ్

గుజ్జు, చినగంజాంలలో కాల్పులు: ముగ్గురి మృతి

హైదరాబాద్, మార్చి 6

ఒంగోలు జిల్లా చినగంజామ్ గ్రామంలో రెండు వర్గాల మధ్య ఘర్షణలో ఒకవ్యక్తి మరణించడం ఇద్దరు గాయపడటం తప్ప నల్లగొండ జిల్లా గుజ్జులో పోలీసు కాల్పులలో ఇద్దరు మరణించడం తప్ప రాష్ట్రంలో ఎన్నికలు మొత్తంమీద ప్రశాంతంగా సాగిపోయినవి.

మొత్తంమీద సుమారు 60 శాతంమంది వోటర్లు తమ హక్కును వినియోగించుకున్నారు. ఎక్కువ చోట్ల పోలింగ్ 40 నుండి 45 శాతం వరకు జరిగింది. అన్నిచోట్లా కూడా ఆరంభం చాలా మందకొడిగా అయింది. కొన్ని కేంద్రాలలో తొలి రెండుగంటలలో 20,30 వోట్లకంటె ఎక్కువ పోలుకాలేదు.

పట్టణాలలో పోలింగ్ శాతం ఎక్కువగా అంటే 60నుండి 65శాతం వరకు ఉన్నది. కర్నూలు, తిరుపతి, నెల్లూరు, విశాఖపట్నాలలో 70 శాతం వరకు వోట్లు పోలైనాయి.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు పోటీ చేస్తున్న మంథెన నియోజకవర్గంలో పోలింగ్ 60నుండి 65 శాతంవరకు జరిగినది.

పట్టణ ప్రాంతాలలో రిక్షావాళ్లు ప్రాంతాలలోను, కార్మికవాడలలో పోలింగ్ ఎక్కువ జరిగినది.

నిన్నటి పోలింగ్‌లో ముఖ్యమంత్రితో పాటు మరో తొమ్మిదుగురు మంత్రులు, విశాలంధ్ర స్పీకర్ శ్రీ కె. వి. వేమారెడ్డి, విధాన పరిషత్ అధ్యక్షులు శ్రీ విఠల రంగారెడ్డి, రిమ్యూనిస్టు నాయకులు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు, స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ గోటు లచన్న, జనసంఘ్ నాయకుడు శ్రీ ఎ. మాధవరావు, సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ బి. విశాలాక్షి పోటీచేస్తున్న నియోజక వర్గాలుకూడా ఉన్నాయి.

నిన్నటి పోలింగులో 97మంది ప్రస్తుత సభ్యులు పోటీచేస్తున్న నియోజక వర్గాలు ఉన్నాయి. పార్టీలవారీగా వారి సంఖ్యలు ఈ విధంగా ఉన్నాయి. కాంగ్రెస్-59, సి.పి.ఐ-7, సి.పి.ఎం-2, జనసంఘం-2, స్వతంత్ర-5, సంయుక్త తెలంగాణా ప్రజాసమితి-1 ఇండిపెండెంటు-21

పైన్న పోలింగ్ జరిగిన నియోజకవర్గాలలో పోటీచేస్తున్న అభ్యర్థుల పార్టీ వారి సంఖ్య ఏవిధంగా ఉన్నాయి

కాంగ్రెస్-144, సి.పి.ఐ.—31, సి.పి.ఎం-16, స్వతంత్ర-12, జనసంఘం-26, ప్రజాసోషలిస్ట్-33, ప్రతిపక్ష కాంగ్రెస్-5, డి.ఎం.కె.-4

నగరంలో మందకొడిగా పోలింగ్

హైదరాబాద్ నగరంలో పోలింగ్ మందకొడిగా ప్రారంభమై మధ్యాహ్నం వరకు 20 నుండి 25శాతం వరకు నుంజరుస్తుంది. పోలింగ్ సమయం ముగిసేసరికి 50శాతం వరకు పెరిగినది కొన్ని ప్రాంతాలలో మాత్రం 80నుండి 85 శాతాన్నిమించి పోలేదు

ఉదయం పోలింగ్ చూడవెళ్లిన ప్రతి కలవారికి ఒక మైనారిలో తప్ప ఎక్కడా పెద్దక్యూలు కనిపించలేదు స్త్రీల కోసం ప్రత్యేకించిన కొన్ని పోలింగ్ కేంద్రాలలో 20నుండి 25శాతంమంది వోటర్లురాలేదు

నగరంలో ఇద్దరు అందులు, ఇద్దరు అశక్తులైన వృద్ధులు ఇతరుల సహాయంతో వోటువేసారు

అమ్మం జిల్లాలోని నియోజకవర్గాలలో పోలింగ్ ముమ్మరంగ జరిగినట్టు వార్తలు వచ్చాయి. అమ్మం, యిలందు హింతాలలో 60 శాతం. మాజీ హోమ్‌మంత్రి శ్రీ వెంగళ రావు పోటీ చేస్తున్న వేనూరులో 65శాతం వోటు పోలైనాయి. అమ్మంలో పురుషులు కంటే స్త్రీలు అధికోత్సాహంతో పోలింగ్‌లో పాల్గొన్నారు

నక్సలైట్లకు భయపడని వోటర్లు

పాల్వంచ, యెల్లందు ప్రాంతాలలో నక్సలైట్ల బెదిరింపులకుకూడా వోటరు జడిసినట్టులేదు పోలింగ్ ప్రశాంతంగా జరిగి పోవటమేగాక 60 శాతం మంది తమవోటుహక్కు వినియోగించుకున్నారు.

ప్రతికా ప్రతినిధులు కొన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి నప్పుడు లంబాడీలు, ఇతరతెగల వారు క్యూలలో నిలబడిఉన్నారు ముల్కలపల్లిలో ముగ్గురు అందులు వోటు వేశారు కొత్తగూడెంలో గని పనివారు పోలింగ్ సమయానికి చాలాముందే క్యూలలో నిలబడ్డారు. యెల్లందులో 14 మంది అందులు వోటు వేశారు

విజయవాడ సమీపంలోని గన్నవరంలో క్యూలలో ఎక్కువమంది స్త్రీలు కనిపించారు. గన్నవరం అస్పత్రిలో మొన్ననే పెద్ద ఆపరేషన్ చేయించుకున్న ఒక స్త్రీ అస్పత్రి నుండే వచ్చి వోటువేసి వెళ్ళినది

విజయవాడలో గాంధీనగర్ పోలింగ్ కేంద్రంలో 97 సంవత్సరాల వృద్ధురాలు తన మనుమడి సహాయంతో వోటువేసి వెళ్ళినది

పంచాయతీ అధ్యక్షునికి స్వల్పగాయాలు

నెల్లూరు జిల్లాలోని ఆత్మూరు, కావాలి, నెల్లూరు, ఆత్మకూరు, సూళ్ళూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలలో పోలింగ్ బాగాసాగినది. 60శాతం వరకు వోట్లు పడ్డాయి

కావలిలో చిన్నపుష్పణ జరిగినది. పొదుగు గ్రామం సర్పంచు అయిన శ్రీ యూనాదిరెడ్డి స్వల్పంగా గాయపడినారు.

గుంటూరులో పది నియోజకవర్గాలలో పోలింగ్ ఒకమాదిరిగా జరిగినది. గుంటూరు పట్టణంలో మాత్రం 45శాతం వరకు జరిగినది చిలకలూరిపేటలో అన్నిచోట్ల కంటె ఎక్కువవోటు పడ్డాయి. మంగళగిరి పొన్నూరు, కూచినపూడి, తెనాలిలో 70 శాతం వరకు వోట్లు పడ్డాయి. గురజాల నరసరావుపేట, వేమూరులలో 60శాతం, పడిఉంటాయి.

అధికశాతం పోలింగ్

కాడేపల్లిగూడెంలో పోలింగ్ అస్తవ్యస్తంగాఉన్నది. 80 శాతం వోటు పోలైనాయి ఏలూరులో 75 శాతం వరకు, కొవ్వూరులో 65 శాతం వరకు ఏలూరు పట్టణంలో 75 శాతం వరకు వోట్లు పడ్డాయి

కాకినాడలో పురుషులకంటె స్త్రీలు ఎక్కువ సంఖ్యలో వచ్చారు. యువకులు కంటె పెద్దవారే పోలింగ్‌పట్ల ఎక్కువ ఆసక్తి చూపారు.

అనంతపురంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగినది జిల్లా అంతటా పోలింగు తక్కువగానే ఉన్నది. అనంతపురంలో మాత్రం 55 శాతానికి కూడా మించలేదు ఇక్కడ ఇంతతక్కువ పోలింగ్ జరగడం ఇదే మొదటిసారి.

సిద్దిపేటలో 60 శాతం మేర పోలింగ్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6

రాష్ట్ర సాంకేతిక విద్యా సంస్థలశాఖా మంత్రి శ్రీ ఎ. మదనమోహన్ పోటీ చేస్తున్న సిద్దిపేట నియోజకవర్గంలో సగం 60 శాతం వరకు పోలింగ్ జరిగినది. పోటీలో మంత్రికాకుండ ముగ్గురు అభ్యర్థులు ఉన్నారు

ఉదయం పోలింగ్ చాలా మందకొడిగా ఉన్నా మధ్యాహ్నం పుంజుకొన్నది. ఎక్కడా అవాంఛనీయసంఘటనలేవీ జరగకుండా ముగిసినది

60 వేల 974 మంది వోటర్లకు 104 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందులో 15 సిద్దిపేటపట్టణంలో ఉన్నాయి. తక్కినవి గ్రామాలలో ఉన్నాయి.

వోటిలోఉన్న అభ్యర్థులు శ్రీ మదన్ మోహన్ (కాంగ్రెస్), శ్రీ యస్. వెంకటరావు (ఇండిపెండెంట్), శ్రీ డి. గోపీశంకర్ (లెఫ్ట్), శ్రీ రాజమల్లయ్య (ఇం)

ఈ నియోజకవర్గంలో పోలింగ్ సరళిని పరిశీలించడానికి హైదరాబాద్‌నుండి పత్రికా ప్రతినిధుల బృందం ప్రత్యేకంగా వెళ్ళినది కొన్నిచోట్ల అందులు పోటువేసినారు పత్రికలవారు చూశారు

మడికివర్సన్ స్కూలులోని నియోజకవర్గంలో వోటువేయడానికి వచ్చిన వారిలో ఒక వికలాంగుడు ఉన్నాడు. ఆయన మూడు చక్రాల సైకిల్‌పై వచ్చాడు ఇదే పోలింగ్ కేంద్రంలో ఒక అస్వస్థుడు కారులో పడుకొనివచ్చి వోటు వేశాడు. అయనను కుర్చీలో కూర్చోబెట్టి పోలింగు కేంద్రంలోకి తీసుకువెళ్ళారు

క్యూలలో చాలా సేపు నిలబడవలసి వస్తున్నదని కొందరు వోటర్లు పత్రికల వారికి చెప్పారు చేశారు. కౌంటర్‌ఫాయిల్ సంతకంచేసే పద్ధతి కొత్తగనుక కొంత ఆలస్యం అవుతున్నదని పోలింగ్ అధికారులు అన్నారు. అందులో వోటర్లకు వోటుచేసే పద్ధతిని కూడా వివరించి చెప్పవలసి ఉంటుంది.

పత్రికలవారు చెప్పినదాన్ని పోలింగ్ కేంద్రాలలో తెలంగాణా ప్రజాసమితి అభ్యర్థి తాలూకు ఏజెంటు కనిపించలేదు

పట్టణ ప్రాంతాలకన్న పల్లెలలోపోలింగ్ బాగుంది.

సిద్దిపేటలోని పైగా నూలు పోలింగ్ కేంద్రంలో ఏడుగురు వృద్ధులు మరొకరికి బదులు వోటువేయడానికి చెప్పించి వోటు జరిపారు.

మలక్‌పేట గ్రామీణ ప్రాంతంలో ముమ్మరంగా పోలింగ్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6

హైదరాబాద్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో నిన్న పోలింగ్ మందకొడిగా సాగినది. అయితే పట్టణ ప్రాంతాలలో కంటె ఎక్కువగాఉన్నది. ఎప్పటిలాగే పనివారు పట్టుపట్టి స్త్రీలు పురుషులు తమ వోటు వేశారు

ఉదయంపూట వోటువేయడానికివచ్చిన వారిలో స్త్రీలు ఎక్కువమంది ఉన్నారు. ప్రతికలవారు బృందం ఒకటి నగరం నుండి గ్రామీణ ప్రాంతాలలో పోలింగ్ చూడటానికి వెళ్ళినది. వారు చూచిన నియోజకవర్గాలలో మలక్‌పేట నియోజకవర్గం ఒకటి. మలక్‌పేట నియోజకవర్గం నగర పట్టణ ప్రాంతం, నగర గ్రామీణ ప్రాంతం కలిగిఉన్నది.

ఈ నియోజకవర్గంలో ముఖ్యఅభ్యర్థులు అధికారకాంగ్రెస్‌కు చెందిన ప్రస్తుత శాసన సభ్యురాలు శ్రీమతి రోజారెడ్డి వుల్లారెడ్డి ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ లింగాలగుడు లింగం ఇక్కడి గ్రామీణ ప్రాంతంలోని వోటర్లలో అధికసంఖ్యాకులు పేదముదాలు వేసినవారే.

శిర్మన్‌హాట్ నియోజకవర్గానికి ప్రతికా విలేకరులు వెళ్ళేసరికి పోలింగ్ ప్రారంభమై 75 నిమిషాలు అయింది అప్పటికి 150 మంది వోటు వేసి వెళ్ళారు. ఇదేకాకుండా ఇంత చురుకుగా పోలింగ్ జరిగిన కేంద్రం ఇదే కావచ్చు. చంపాపేటలో ఆరంభంలో నిదానానికి ఒక వోటు చొప్పున పోలైనవి. అక్కడే తూర్పు పోలింగ్ కేంద్రంలో 50 వోటు మాత్రమే పడ్డాయి

చంపాపేట, కర్మన్‌ఘాట్, బాడంగ్‌పేట, హయత్‌నగర్, బహదుర్‌గూడ ప్రాంతాలలో క్యూలలో పురుషులకన్న స్త్రీలే ఎక్కువ సంఖ్యలో కనిపించారు

పిరందరికీ పోలింగ్ మందకొడిగా సాగుతున్నదనిపించినది.

బహదుర్‌గూడలో అందుకు శ్రీ సాదిక్ అలీ ఒక సమాధానం సహాయంతో వోటు వేశాడు. ఆయన వయస్సు 80 సంవత్సరాలు. తిలకగూడలో 61సంవత్సరాలవృద్ధురాలుకూడా వోటు వేసినది.

బహదుర్‌గూడలో ఉదయం 10-45 గంటల సమయానికి 50 శాతం వోట్లు పడ్డాయి. మధ్యాహ్నానికల్లా కూడా పోలింగ్ చురుకుగానేసాగినది. తిలకగూడలో తొలి 60 నిమిషాలలో 87వోటు పడ్డాయి

మేడిచల్ ప్రాంతంలో మందకొడి పోలింగ్

ఇంచుమించు విస్తీర్ణంగా మేడిచల్ ప్రాంతంలో పోలింగ్ మందకొడిగా సాగినది. మెడికల్ తహసీల్దార్ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ పత్రికావిలేకరులతో మాట్లాడుతూ మొదటిగంటలో బయటికి తక్కువ పోలింగ్ జరిగినదన్నారు

అయితే తర్వాత పోలింగ్ క్రమంగా పుంజుకొని చివరకు ఏమాదిరిగా ముగిసినది

ఇక్కడ చాలా పోలింగు కేంద్రాలలో కాంగ్రెస్ అభ్యర్థి ఏజంటుతప్ప ఇతరులెవ్వరికీ ఏజెంటుకూడా లేదు

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు.

గత ఏడాది కేరళలో 70 దొంగనోట్ల కేసులు

త్రివేంద్రం, మార్చి 6 (పి.టి.ఐ.)

గత ఏడాది కేరళలో దొంగ నోట్లను మోసిస్తున్న 70 ముఠాలపై కేసులు నమోదు చేసినట్టు రాష్ట్ర హోం మంత్రి శ్రీ కరుణాకరన్ నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలోను వీరిని పట్టుకున్నారని. ఇప్పుడు ఏదో ఒక ప్రాంతంలో జరగలేదని ఆయన అన్నారు.

తాను హోంమంత్రి అయినప్పటినుండి రాష్ట్రంలో ఏడు రాజకీయ హత్యలు జరిగాయని అయన వివరించారు

•

విద్యార్థుల సంఘర్షణల సమస్యనుగురించి జూలాటి సంఘర్షణలను నివారించేందుకు చైతన్యవంతమైన చర్యలను గురించి చర్చించేందుకు త్వరలోనే విద్యార్థుల ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

సుచేత కృపలానీకి గుండెపోటు

అహమదాబాద్, మార్చి 6 (పి.టి.ఐ.)

గుజరాత్‌లో ప్రతిపక్ష కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికై పర్యటన జరుపుతున్న శ్రీమతి సుచేత కృపలానీకి శనివారంనాడు గుండెపోటువచ్చింది

కలహాలు, ప్రమాదాలలో పలువురికి గాయాలు

హైదరాబాద్, మార్చి 6

ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో కొన్ని చోట్ల చిన్న ఘర్షణలు జరిగాయి. ఒంగోలు జిల్లా చినగంజాంలో రెండు వర్గాల మధ్య కోటాట పోలీసు కాల్పులకు దారితీయగా పులి వెంకటరెడ్డి అనే ఒక ఏళ్ళ యువకుడు మరణించాడు. ఇద్దరు గాయపడ్డారు

ఈ వార్త అందగానే విజయవాడలోని డి. ఐ. జి. ఆర్. కె. మునుస్వామి చినగంజామ్ వెళ్ళారు.

ఎం.ఎల్.ఎకు గాయాలు

కీరాలకు దగ్గరలోనేగల పరి గ్రామం వాకిరాలలో కూడా ఘర్షణ జరిగినది. ప్రస్తుత శాసనసభ్యుడు శ్రీ జి. వెంకటరెడ్డి గాయపడ్డారు. అయనను కీరాల ఆస్పత్రిలో చేర్చారు.

శ్రీ రెడ్డికి పరి ఇండిపెండెంట్ అభ్యర్థి ఇక్కడ మళ్ళామళ్ళ పోటీ జరుగుతున్నది. అవతలి పక్షంవారు దాడి చేశారని శ్రీ రెడ్డి ఆరోపించారు.

కమ్యూనిస్టుల కొట్లాట

అమ్మం జిల్లా జనవాపురం గ్రామంలో కమ్యూనిస్టుపార్టీహార్డ్‌కోర్‌పార్టీకార్యకర్తలు 4వ తేదీన ఘర్షణపడ్డారు. ఈ ఘర్షణలో గాయపడిన ఒక వ్యక్తి తర్వాత మరణించాడు. మరొక ముగ్గురికి గాయాలు తగిలాయి. వారిని ఆస్పత్రిలో చేర్చారు.

అభ్యర్థికి గాయాలు

మార్కాపురం పరిధిలోని యెర్రపరం (రిజర్వ్) నియోజకవర్గంనుండి పోటీ చేస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీగోళ్ళ ప్రకాశరావు కారు చెట్టును ఢీకొనగా గాయపడ్డారు. డ్రైవర్, మరో వ్యక్తి కూడా గాయపడ్డారు. వీరు మార్కాపురం రంపచోడవరం ఆస్పత్రిలో చేర్చారు.

లాఠీప్రయోగం

హైదరాబాద్ నగరంలోని యాకూత్‌పుర నియోజకవర్గంలో శనివారం మధ్యాహ్నం ఒక పోలింగ్ కేంద్రంవద్ద జనం గుమిగూడి రాళ్ళురువ్వడం ప్రారంభించగా పోలీసు శకటం అద్దాలు పగిలిపోయినవి ఎవరూ గాయపడలేదు. కాని పోలీసులు లాఠీప్రయోగించి గుంపును చెదరగొట్టారు.

గుజ్జులో ఇద్దరి మరణం

మహబూబ్‌నగర్ జిల్లా గుజ్జు గ్రామంలో ఒక పోలింగ్ కేంద్రంవద్ద ప్రోదైన 200 మందిపై పోలీసులు కాల్పులు జరపగా ఇద్దరు మరణించారనినేడు అధికారికంగా తెలిసినది

గుంపు రాళ్ళు విసిరి నారంజిలారని, క్యూలలోఉన్న సర్ ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుళ్ళపై వారు దాడి జరిపారని, వారిని చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరిపారని తెలుస్తున్నది.

గాయపడినవారిని జిల్లా ఆస్పత్రిలో చేర్చారు.

విశాఖపట్నం జిల్లా చోడవరం నియోజకవర్గంలోని పరవ గ్రామంలో కాంగ్రెస్, తిరుగుబాటు కాంగ్రెస్ అభ్యర్థుల అనుయాయులమధ్య ఘర్షణజరిగినది. 11మంది గాయపడ్డారు ఒకరిస్థితి తీవ్రంగా ఉన్నది.

కరపఉప్పరపాలెంలో పోలింగ్ ముగిసిన తర్వాత ఒకరిని కత్తితో పొడిచారు.

అనకాపల్లి నియోజకవర్గంలోని కొత్తూరులో కాంగ్రెస్, సి. పి. ఐ కార్యకర్తలు ఘర్షణపడ్డారు.

శ్రీకాకుళంజిల్లా కెక్కలి నియోజకవర్గంలో పూండి రైల్వే స్టేషన్ వద్ద ప్రమాదం సంభవించి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ యస్. లోకనాథంనాయుడుతోసహా ఐదుగురు గాయపడ్డారు.

పోలింగ్ బహిష్కరణ

హైదరాబాద్, మార్చి 6 (పి. టి. ఐ)

తమ గ్రామాలకు కనీసమాదిరి లైనా లేనందుకు నిరసనగా నిజామాబాద్ జిల్లా జుక్కాల్ నియోజకవర్గంలోని పెద్దఇసికి గ్రామస్థులు, నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలోని నస్లుల్లాపురి ప్రజలు నిన్నటి పోలింగ్‌ను బహిష్కరించారు.

పెద్దఇసికి గ్రామంలో అంగనీటి సదుపాయం లేదు. నస్లుల్లాపురిలో బడిసౌకర్యాలు కూడా లేవు.

ఎన్నికలను బహిష్కరించాలని పరంగల్‌లో పోస్టర్లు

వరంగల్, మార్చి 6 (పి.టి.ఐ)

రాష్ట్రంలో నిన్న మొదటిలో జరిగిన పోలింగ్ సందర్భంగా "ఎన్నికలను బహిష్కరించండి. శ్రీకాకుళం-నక్సల్‌బరీకి మద్దతు అనుకరించండి" అని నినాదాలతో కూడిన పోస్టర్లను ఇక్కడ కొందరు ఆర్. టి. సి. బస్సులపై అంటించారు.

పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో గోడలపైనకూడా ఇటువంటి పోస్టర్లు కన్పించాయి.

నవజీవన నర్సింగ్‌హోమ్స్, హిందుజ

డాక్టర్ ఎమ్.ఐ.చౌదరి (గవర్నమెంట్ రిటైర్డ్)లో సంప్రదించండి.

సంప్రదింపు సమయాలు సా 8 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు

రాయల్ డిస్పెన్సరీ

నవరంగ్‌టాకీస్ ఎదుట బాంబాగ్‌లోకి హైదరాబాద్

16 పంచాయతీలలో పూర్తి పన్నుల వసూళ్ళు

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, మార్చి 6

వేములవాడ పంచాయతీ సమితిలోని 16 గ్రామ పంచాయితీలలో పూర్తి పన్నుల వసూళ్ళు చేసినట్టు. మిగిలిన గ్రామ పంచాయితీలు కూడా పూర్తి పన్నుల వసూలు చేయడానికి చర్యలు తైకొనినట్టు వేములవాడ బిడివో శ్రీ తిలోకన్ తెలిపారు.

ఈ యేడు పైరు వేయండి వొచ్చే యేడు డబ్బు గడించండి!



చెలుకు, వాణిజ్యపంట. అందులో మీకొరకు డబ్బు ఉంది. దానికి మీరు ట్రాంబే సుఫల ఎరువుల సముదాయం, యూరియా ఉపయోగించినట్టయితే, దిగుబడి, యింకా ఎక్కువగా ఉంటుంది. సుఫల, ఎన్.పి.కె. ను సమపాళాలలో అందచేస్తూ, నేలను మరింత ఎక్కువ సారవంతం చేస్తుంది. పుష్టి కలిగించే ఉపాహార పదార్థాలైన కాల్షియం, మెగ్నీషియం, సల్ఫర్‌లనుకూడా సమకూరుస్తుంది. అధిక దిగుబడికి, గడనాణ్యతకి, చక్కెర రాబడికి, సుఫలతో మీ చెలుకుపంటను పోషించండి.

చెలుకు పైరుకు కావలసింది

సుఫల 15:15:15 20:20:2

సుఫలా

ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.

[ట్రాంబే యూనిట్] (కేంద్రప్రభుత్వ యాజమాన్య సంస్థ)

5-10-173, పత్ర పైదాన్ రోడ్, హైదరాబాద్ (ఆం. ప్ర.)

